నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
2 జులై 2025

నిజాముద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రఘువీర్ రెడ్డి

.హుజూర్ నగర్ జూలై 02 (నినాదం న్యూస్): హుజూర్ నగర్ మండల కేంద్రంలోని లింగగిరి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్ గుండెపోటు తో ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యుల పరామర్శిం చడానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఈరోజు లింగగిరి గ్రామానికి విచ్చేసి నిజాముద్దీన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మరియు నేను మీ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని బరోసా కల్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.నిజాముద్దీన్ మృతితో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టికి తీరని లోటు అని నిజాం లేని లోటు పూడ్చలేనిదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సామల శివారెడ్డి, చక్రాల వీరారెడ్డి,అరుణ్ కుమార్ దేశముఖ్,దొంగరి వెంకటేశ్వర్లు,ఎండి.అజీజ్ పాషా, దొంగరి సత్యనారాయణ,సమ్మెట సుబ్బరాజు, మంజు నాయక్,గంజి శివ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వారాహి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను శ్రీనివాస్‌రెడ్డి

.కుత్బుల్లాపూర్, జూలై 2(నినాదం న్యూస్) :. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేటలో వెలసిన టువంటి శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవాలయంలో గత జూన్ 26 నుండి ప్రారంభమైన వారాహి దేవి నవరాత్రి వేడుకలు అత్యంత వైభవోపేతంగా ఆలయ అర్చకులు దేవాలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. పది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే వారాహి దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం 7వ రోజుగా అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారాహి దేవి కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామ్ చందర్ రావుకు పలువురి శుభాకాంక్షలు, అభినందనలు

.కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు గా నియమితులైన రామచంద్ర రావు ను బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన పలువురు బిజెపి నేతలు వారి నివాసంలో కలిసి పగిడి పెట్టి, శాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ యాదవ్, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, ప్రసాద్ రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు గండిరాజు యాదవ్,జగన్ ముదిరాజ్, బస్తీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

.కోదాడ(అనంతగిరి),జూలై 2(నినాదం న్యూస్): హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఈనెల నాలుగవ తారీఖున నిర్వహించనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని అనంతగిరి మండల కాంగ్రెస్ శ్రేణులను ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ఆదేశాలు జారీ చేశారు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని సూచించారు.

కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ

.హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 02 (నినాదం న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామంలో గౌడ కుల స్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కోసం బుధవారం గౌడ కుల పెద్దగౌడ్ ధర్మయ్య గౌడ్, ఉపగౌడ్ వీరబాబు గౌడ్ సమక్షంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు ప్రతి కుటుంబం నుండి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు, నిర్మాణ కమిటీ ,గౌడ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు

.న్యూఢిల్లీ,జులై 2(నినాదం న్యూస్): కర్నూలు- విజయ వాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పౌరవి మానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఢిల్లీ నుంచి వర్చువల్‌గా దీన్ని ప్రారంభించారు. వారానికి మూడు రోజులపాటు కర్నూ లు- విజయవాడ మధ్య సర్వీసులను ఇండిగో సంస్థ నడపనుంది. త్వరలో ప్రతిరోజూ ఉండేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కర్నూలు నుంచి మిగిలిన ప్రాంతాలకు కూడా సర్వీసులు నడిపేలా చూస్తామన్నారు. విమాన సర్వీసుల ప్రారంభం సందర్భంగా విమానాశ్రయం వద్ద మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు ప్రయాణికులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కర్నూలు డిప్యూటీ కలెక్టర్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనంరూ.26000/ ఇవ్వాలి
- జులై 9న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొందాం
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి

.అల్వాల్, జూలై 2 (నినాదం న్యూస్): అల్వాల్ టి హెచ్ సి,,లో ఈ రోజున సమ్మె పోస్టర్ విడుదల చేస్తూ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ ,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతం గా అమలు చేస్తుంది. ఇందులో భాగంగా 29 కార్మిక చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చింది .ఇవి అమలులోకి వస్తే బారిగాకార్మిక వర్గం నష్టపోతుంది. కార్మిక వర్గం ఎన్నోత్యాగాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మికులకు హాని కలిగించే లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చింది . ఆశ వర్కర్లు ప్రభుత్వ దయాదక్షిణ్యాలు పై ఆధారపడి బ్రతికాల్సిన స్థితి ఉంది. నేటికి ఆశ వర్కర్లకు స్థిరవేతనం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2025 జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపులు ఇచ్చాయి .ఈ సమ్మెలో సిఐటియు అనుబంధ సంఘమైన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు భాగస్వామ్యం అవుతున్నది .కావున అల్వాల్ పిహెచ్ సి లో పనిచేస్తున్న ఆశా వర్కర్ల అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలనికోరుకుంటున్నాం.తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లాఉపాధ్యక్షురాలు కోమలత మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తదితర అనేక కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు వీటి వల్ల ఇతర రంగాల కార్మికులతో పాటు ఆశ వర్కర్లకు కూడా భద్రత లేని పరిస్థితి కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలనీ డిమాండ్ చేస్తున్నాయి. ఆశా వర్కర్లకు 20 సంవత్సరాల నుండి పేద ప్రజల కు సేవలు అందిస్తున్నారు వీరికి కేంద్ర ప్రభుత్వం షరతులతో కూడిన 3000 రూపాయలు పారితోషికం చెల్లిస్తున్నది.ఇందులో కూడా కేవలం 60% నిధులు మాత్రమే కేంద్రం చెల్లిస్తుంది ఈ కాలంలో ఆశలకు పని భారం వివరీతంగా పెరిగింది.నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదు దీనివల్ల ఆశా వర్కర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు ఆశా వర్కర్లకు విధి నిర్వహణలో రక్షణ లేకపోవడం వల్ల ఆశ వర్కర్లకు వేధింపులకు గురి అవుతున్నారు 2013 లో.45 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని గుర్తించాలని కనీశ వేతనం ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ హెచ్ ఎం స్కీము ప్రైవేటైజేషన్ చేయకూడదని నిర్ణయం చేసింది కానీ నేటికి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు ఈ నేపథ్యంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటుంది అల్వాల్ ఉన్న వాశా వర్కర్లు అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాంఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మరియు జిల్లా నాయకులు రాధా యాదమ్మ అల్వాల్ పీహెచ్ సి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సిగాచి పేలుడు ఘటనపై నిపుణుల కమిటీ

.హైదరాబాద్,జులై 2(నినాదం న్యూస్): సంగారెడ్డి జిల్లా పాశమైలారం పేలుడు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో సభ్యులుగా చీఫ్ సైంటిస్ట్ టి. ప్రతాప్‌కుమార్, విశ్రాంత శాస్త్రవేత్త సూర్యనారాయణ, పుణెకి చెందిన భద్రతాధికారి సంతోష్ ఘుగే ఉన్నారు. పాశమైలారం ప్రమాదానికి గల కారణాలతో పాటు కర్మాగారాల భద్రతా నియమావళి పాటించారా? లేదా? అనే అంశాలను కమిటీ తెలుసుకోనుంది. ఈ ఘటనపై నెలరోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. భవిష్యత్తులో రసాయన కర్మాగారాల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ప్రభుత్వం కోరింది. ఈ కమిటీకి డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సహకారం అందించాలని ఆదేశించింది.మరోవైపు సిగాచి పరిశ్రమ వద్దకు మంత్రి దామోదర రాజనర్సింహ, ఆ పరిశ్రమ ప్రతినిధులు వెళ్లారు. ఘటనాస్థలం నుంచి శిథిలాల తరలింపు ప్రారంభమైంది. ఈ కమిటీలో బి.వెంకటేశ్వర్,(ఏమిరేట్ సైంటిస్ట్) చైర్మన్‌గా, ప్రతాప్ కుమార్ చీఫ్ సైంటిస్ట్, డా. సూర్యనారాయణ (రిటైర్డ్ సైంటిస్ట్), సంతోష్, సేఫ్టీ ఆఫీసర్ పూణె సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రమాదంపై నెల రోజుల్లో దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 40 మంది మృతి చెందారని, 33 మందికి గాయాలైనట్టు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంతో పాటు అన్ని రకాల బీమా ÷-లకెయిమ్‌లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇక, ఘటనాస్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫ్యాక్టరీలో బీహార్, ఎంపి, ఎపి, ఒడిశా ప్రాంతాలకు చెందినవారు పని చేస్తున్నట్టు తెలిసిందని అన్నారు. యాజమాన్యంతో చర్చించి, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు, వికలత్వం సంభవించి విధులకు వెళ్లలేని వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి పని చేసుకోగలిగిన వారికి ఐదేసి లక్షలు పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ దుర్ఘటనలో క్షతగాత్రులకు అయ్యే వైద్య ఖర్చులన్నీ నూటికి నూరు శాతం తమ ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుబాల్లోని పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యను అందిస్తామని తెలిపారు. తక్షణ సాయంగా మృతుల కుటుంబాలకు రూ. లక్ష, గాయపడిన వారికి రూ.50 వేలు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి ఇస్తున్నట్టు సిఎం ప్రకటించారు.

డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

.న్యూఢిల్లీ,జులై2(నినాదం న్యూస్): దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచి స్తున్నా.. అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగ డం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించం

.న్యూఢిల్లీ,జులై2(నినాదం న్యూస్): టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది.

ఫార్ములా ఈ..కార్ రేస్ కేసు -అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు

.హైదరాబాద్, జులై 2(నినాదం న్యూస్): ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఎసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఎఎస్ అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఎసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఎఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.

మాజీమంత్రి, గిరిజన నేత కవాసీ లఖ్మాకు సీతక్క పరామర్శ

.రాయపూర్, జులై 2(నినాదం న్యూస్): చత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలులో ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాను మంత్రి సీతక్క పరామర్శించారు. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ఇతర నేతలు జైలులో లఖ్మాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మాజీ మంత్రి ఆరు సార్లు ఎంఎల్ఎ, ఆదివాసీల అగ్రనేత కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తోందని ఆరోపించారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఏలాంటి సాక్షాధారాలు లేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారని ఆరోపించారు. బస్తర్‌లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బిజెపి ప్రభుత్వం బలవంతంగా తరిమి వేస్తోందని విమర్శించారు. ఆదివాసీల అణిచివేతలో భాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కవాసీ లఖ్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నా. ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

పుష్ప తరహాలో గంధం చెక్కల తరలింపు -ముఠాను అరెస్ట్ చేసిన ఎస్‌వోటి పోలీసులు

.హైదరాబాద్,జులై 2(నినాదం న్యూస్): శ్రీ గంధం చెక్కలను అక్రమ రవాణా చేస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వొటి, చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని బస్తేపూర్‌లో సోదాలు నిర్వహించిన పోలీసులు వెయ్యి కిలోల శ్రీగంధం చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. చెక్కలను తరలిస్తున్న డిసిఎంను సీజ్ చేశారు.మహారాష్ట్ర నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్‌గూడలోని ఓ పర్‌ఫ్యూమ్ ఫ్యాక్టరీకి ఈ చెక్కలను తరలిస్తున్నారు. 'పుష్ప' సినిమా తరహాలో డిసిఎంలో చెక్కలను దాచారు. వీటి విలువ రూ.30 లక్షలు ఉంటుందని చేవెళ్ల ఎసిపి కిషన్ తెలిపారు. డిసిఎం డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్‌వైజర్ సోహెబ్, రైతు విజయ్ హనుమంతును పోలీసులు అరెస్ట్ చేశారు. ఫ్యాక్టరీ యజమాని అబ్దుల్ కుర్సి, మేనేజర్ సిద్దిఖ్ పరారీలో ఉన్నారు. పట్టుకున్న ముగ్గురిని రిమాం డ్‌కు తరలించిన పోలీసులు.. పరారీలోని వాళ్ల కోసం గాలిస్తున్నారు.

వరుస గుండెపోటు మరణాలు

.న్యూఢిల్లీ,జులై2(నినాదం న్యూస్): కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప

నగర అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

- కాంగ్రెస్ సర్కార్ నగర పాలక సంస్థకు ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలే
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో కేంద్రం నుండి 800 కోట్లు విడుదల
- పెండింగ్ అభివృద్ధి పనుల కోసం 100 కోట్లు నిధులు విడుదల చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి
- బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్) : నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం కోరుతూ, బిజెపి నాయకులు , మాజీ మేయర్ యదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతి ని బిజెపి శ్రేణులు కలిసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, నగరంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు విడుదల చేసి,నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరపాలక సంస్థ పరిదిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని , నగరపాలక సంస్థ కు ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. దీంతో నగర వ్యాప్తంగా అభివృద్ధి కుంటుబడిపోయిందని , ఎక్కడి కక్కడ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని, అందుకే జిల్లా కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా గత ఆరు సంవత్సరాల కాలంలో నగరంలో ఏమైనా అభివృద్ధి పనులు జరిగాయి అంటే అవి కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో మాత్రమేన్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి 8 వందల కోట్లు విడుదల చేయించ డంతోనే స్మార్ట్ సిటీలో నగరం అభివృద్ధి చెందిందని, పట్టణ రూపురేఖలు మారాయని చెప్పారు.అమృత్ 1,2 పథకం ద్వారా 279 కోట్లతో త్రాగు నీటికి సంబంధించిన పనులు గతంలో నగరంలో పూర్తి చేయగా ప్రస్తుతం విలీన డివిజన్ల లో కొనసాగుతున్నాయన్నారు. 15 ఫైనాన్స్ 100 కోట్ల నిధుల నుండి నగరంలో గత ఆరు సంవత్సరాల కాలం పెద్ద ఎత్తున పనులు చేపట్టడం జరిగిందని , గత ఆరు సంవత్సరాల కాలంలో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం రూపాయి ఇచ్చిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుతం నగరపా లక సంస్థ ప్రజల కోసం సొంతంగా నిధులు పెట్టి అభివృద్ధి పనులు చేయలేని స్థితిలో ఉందన్నారు. నగ రంలో వసూలు అయ్యే పన్నులు నగరపాలక సంస్థ వ్యవహారాలకే సరిపోతాయని , ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే స్థితిలో నగరపాలక సంస్థ లేదన్నారు. 2023 నుండి కరీంనగర్ నగరంలో దాదాపు 70 చోట్ల అప్పటి కాంట్రాక్టర్లు రోడ్లను తవ్వి వదిలి పెట్టి పోవడం వల్ల నగరంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా రని, ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వర్షకాలం వచ్చింది కాబట్టి పెండింగ్ లో ఉన్న పనుల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 100 కోట్లు రూపాయలు గ్రాంటు రూపంలో నగరపాలక సంస్థ కు విడుదల చేయాలని , ప్రభుత్వం నుండి నిధులను విడుదల చేయించేలా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకో వాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ నగరం అభివృద్ధి పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటే , ప్రభుత్వం మల్లీ చుట్టు ప్రక్కల ఉన్న 5 గ్రామాలను విలీనం చేసి మున్సిపల్ పరిదిని పెంచి నగరపాలక సంస్థ పైన ఎనలేని భారం మోపే దుస్థితిని తెచ్చిందన్నారు. ప్రభుత్వానికి కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడం దురదృష్టకర మన్నారు. 5 లక్షల జనాభా ఉన్న నగరాన్ని ఇంకా పెంచుకుంటూ పోయి... ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించ కుండ ఏ విధంగా అభివృద్ధి పనులు కొనసాగు తాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో బీజేపి పార్టీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్
వెంటనే విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి

కోదాడ(అనంతగిరి), జులై2 నినాదం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిధిలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిడిఎస్యు డివిజన్ నాయకులు ఉమేష్, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభ సన్నాహక సమావేశం

- ఒక సోదరుడిగా మీతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను.
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచే వారికి శిక్షణ తరగతులు
- కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, జులై 2(నినాదం న్యూస్) : జూలై 4న ఎల్ బి స్టేడియంలో నిర్వహించ నున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి గాను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి బుధవారం నగరంలోని హోటల్ వి పార్క్ లో సన్నాహక సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక సోదరుడిగా మీతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను.రేపటి కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు తరలి వెళ్లే వారికి నా వంతు పూర్తి సహకారం అందిస్తాను. మనలో విభేదాలు ఉండకూడదు, మనకు ముగ్గురు మంత్రులు ఎంతో అవసరం.మహిళలకు ఏసి బస్సు లేదా వాహనాలు ఏర్పాటు చేస్తాను.

మనమంటే ఏమిటో ఈ బహిరంగ సభతో ప్రతిపక్షాలకు చూపించాలి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ప్రతికార్యకర్త తరలి రావాలి,

రేపు పోటీలో నిలవాలని అనుకునే వారికి నేను ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తాను..సోషల్ మీడియాను మరింత పటిష్టం చేయడానికి అన్ని రకాల కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటాం. డాక్టర్ డే సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరు కాలేకపోయాను అని అన్నారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయ ధంకా మోగించడానికి ఈ బహిరంగ సభ నాంది పలుకుతుంది.

అందరం కలిసి డిసిసి కార్యాలయం నుండి ఒకే సారి బయలు దేరాలి.పార్టీలో క్యాడర్ వ్యక్తులకు కాకుండా. హోదా కు గౌరవం ఇచ్చే విధంగా ప్రోటోకాల్ పాటించాలి.ఎక్కువ సంఖ్యలో పార్టీ కార్యకర్తలను క్షేత్ర స్థాయిలో తరలించే విధంగా నాయకులు కృషి చేయాలి అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్,కొరివి అరుణ్, బానోత్ శ్రావణ్ నాయక్, చాడ గొండ బుచ్చిరెడ్డి,సరిల్లా ప్రసాద్,భూమా గౌడ్,పిట్టల శ్రీనివాస్,నేతి కుంట యాదయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, చర్ల పద్మ,సిరాజు హుస్సేన్, వెన్నం రజిత రెడ్డి ,పహాల్వాన్,జాల స్వామి గౌడ్,నిహాల్, అహమ్మద్ అలీ ,మునిగంటి అనిల్, కుర్ర పోచయ్య,రాచకొండ ప్రభాకర్, అజీమ్ మహమ్మద్, వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ రహమాన్, పెద్ది గారి తిరుపతి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, చాంద్, అస్తపురం తిరుమల, ముల్కల కవిత యోనా, మేకల నరసయ్య, తోట అంజయ్య, హస్తపురం రమేష్,కట్ల సతీష్,నెల్లి నరేష్,బేతి సుధాకర్ రెడ్డి,వసీం, ఇమ్రాన్, కొలగాని అనిల్,చింతల కిషన్, మూల జైపాల్,కుంభాల రాజకుమార్, పెంచాలా లక్ష్మణరావు,సాయిని తిరుపతి,గన్ను మహేందర్ రెడ్డి, బుర్ర హరీష్, వీర దేవేందర్, రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, ఖం పెల్లి కీర్తి కుమార్, జ్యోతి రెడ్డి,గడప అజయ్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస కాలేజ్‌పై తగు చర్యలు తీసుకోవాలి

- యూఎస్ఎఫ్ఐ కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ డిమాండ్

అల్వాల్, జూలై2 (నినాదం న్యూస్) : అభ్యాస కాలేజీ కళాశాలఎలాంటి గుర్తింపు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు తరగతులు నిర్వహిస్తున్న అభ్యస కళాశాలపై చర్యలు తీసుకోవాలని ధర్నా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాలేజ్ దగ్గర బరాన్ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలంలోని అభ్యాస జూనియర్ కళాశాల ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులకు తరగతిలో నిర్వహిస్తూ అధిక సంఖ్యలో ఫీజులను వసూలు చేస్తూ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా అభ్యస కళాశాల ఎదుట యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు లేని అభ్యాస కళాశాలను వెంటనే సీజ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. ఇలాంటి అనుమతులు లేకుండా రాజస్థాన్ కోటా లెక్చరర్స్ పేరుతో విద్యార్థుల నుండి అధిక సంఖ్యలో ఫీజులు వసూలు చేస్తూ కళాశాల కొనసాగిస్తున్నారని అన్నారు వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఇలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అభ్యాస కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి ,నాయకులు వినయ్ నవీన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ లో వెలసిన శ్రీ వారాహి అమ్మవారిని గాజులరామారం డివిజన్ కు చెందిన బిజెపి నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకున్న వారిలో బి జెపి నాయకులు గడ్డమీది భరత్ కుమార్, ఆకుల సాయి రెడ్డి, పాలవలస రవి కుమార్, శంకర్, షిరిడి హిల్స్ కాలనీ కమిటీ ప్రెసిడెంట్ రమేష్, జనరల్ సెక్రెటరీ సత్య, ప్రభాకర్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటు బడి దోపిడీని అడ్డుకునేది ఎవరు..?

- నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, యూనిఫార్మ్స్, షూస్ అమ్మకం..!
- పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి జులై 2 (నినాదం న్యూస్): ప్రైవేటు పాఠశాలలో ఇష్టానుసారంగా పెంచుకుంటున్న ఫీజుల దోపిడిని నియంత్రించడంలో ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రయత్నించకపోవడంతో పాటు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలకు అధికార యంత్రాంగం బాసటగా నిలుస్తున్నాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ విమర్శించారు. బుధవారం ఆయన ములుకనూర్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70% పైగా ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, షూస్ అధిక ధరలకు అమ్ముతుంటే విద్యాశాఖ అధికారులు ఎన్ని పాఠశాలలను తనిఖీ చేసి ఎన్నిటిపై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడంలో ఎందుకు వెనకాడుతుందని అన్నారు. విద్యా హక్కు చట్టం అమలులోకి వస్తే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు వచ్చి వారిపై కొంత ఆర్థిక భారం తగ్గేది. వేసవిలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పై కమిటీలు వేసి నియంత్రిస్తామని ప్రకటనలు చేయడం వరకే ప్రభుత్వాలుఅన్ని పరిమితమవుతున్నాయని ఆచరణలో ఎలాంటి ఫీజుల నియంత్రణ కనబడడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలన్నీ మెరుగుపరిచి మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానాలను మార్చి కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, తదితర అధునాతన అంశాలతో పాటు సాంకేతిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తే ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలకు ప్రైవేటు పాఠశాలల దోపిడిని ప్రభుత్వం తగ్గించినట్టు అవుతుంది. కానీ ఆ దిశగా ప్రభుత్వ ప్రయత్నాలు చేయకపోగా, విద్య, వైద్య రంగాలలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు బాసటగా నిలుస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు పెను భారంగా మారుస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మల్లికార్జున కరిగే సందేశాన్ని ప్రజలకు వివరించాలి

- పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 2 (నినాదం న్యూస్) : ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి నుండి డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయడం కొరకు గాజులరామారం హెచ్ ఏ ఎల్ కాలనీ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో – ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ –పి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతి రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైనారు.

ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జ్ ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాల్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు, ఎం ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాగ్యనగర అమ్మవార్ల దర్శన యాత్రకు బస్సులు

చింతపల్లి, జూలై 2 (నినాదం న్యూస్) : దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని భాగ్య నగర అమ్మవార్ల దర్శన యాత్ర పేరుతో ప్రత్యేక డీలక్స్ బస్ నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం తెలిపారు. దేవరకొండ నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారాల్లో ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం, గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం, జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, కొత్తపేట శ్రీ అష్టలక్ష్మి దేవాలయాలతో కలిపి మొత్తం ఆరు దేవాలయాలను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ప్రయాణ చార్జీ రూ.800 నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. డిపో పరిధిలోని భక్తుల కోసం ఎంతో పవిత్రమైన ఆషాడ మాసంలో అమ్మవార్ల దర్శనం కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వివరాల కోసం 9949026631,7382833070, 9666599890, ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. ఆయన వెంట అసైన్ మేనేజర్ పడాల సైదులు ఉన్నారు

ప్రతీ పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం బొంతు శ్రీదేవి యాదవ్

నాచారం, జులై 2 (నినాదం న్యూస్) : చర్లపల్లి డివిజన్‌లో ఇందిరా క్యాంటీన్ స్థాపన కోసం అధి కారులతో కలిసి ప్రాంత పరిశీలన నిర్వహించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. కుషాయిగూడ ఆటో స్టాండ్, కుషాయిగూడ బస్టాండ్, చక్రిపురం చౌరస్తా, ఐజీ కాలనీ, చర్లపల్లి పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్, చిన్న చర్లపల్లి బస్టాండ్ వంటి ప్రాధాన్యత గల ప్రాంతాలను సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిసీపి కృష్ణమోహన్, ఏ ఏం ఓ హెచ్ మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యూరియా కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి

- ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌కు తరలిన యూరియా నిల్వలు

హుజూర్ నగర్, గరిడేపల్లి జూలై 02 (నినాదం న్యూస్) : ఈ వానాకాలం సీజన్ లో తీవ్రంగా యూరియా కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నదని యూరియా కొరత రాకుండా ప్రభుత్వం వెంటనే ఒక చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ,ఇప్పటికే యూరియాను బ్లాక్ మార్కెట్ దారులు, బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వానాకాలం ప్రారంభం లోనే ఇలా ఉంటే, ఇక ముందు ఎలా ఉంటుందోనని ఆలోచిస్తేనే భయంగా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించి రాబోయే రోజుల్లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని, అలాగే అధిక ధరలకు అమ్మకుండా చూడాలని, ప్రభుత్వం అందుకు తగ్గ ప్రణాళికలను తయారు చేసుకొని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.